# 44

# “యూదుల సమస్య”

## (9:1-13)

ఈ పాఠంలో, రోమీయులకు వ్రాసిన పత్రికలోని రెండవ భాగాన్ని ఆరంభించుదాం. ఈ పత్రికకైన మన అవుట్‌లైన్‌లో, తొలి 8 అధ్యాయాలు “సిద్ధాంతపరమయ్యింది గాను,” రెండవ 8 అధ్యాయాలు “అభ్యాస సంబంధమైనది గాను” చిత్రింపబడినట్టు చూచాం. అభ్యాస సంబంధమైనది మరి రెండు భాగాలుగా విభజింపబడింది: “వివరణ” (అధ్యాయాలు 9–11) మరియు “వర్తింపు” (అధ్యాయం 12తో ఆరంభమౌతుంది). (అవుట్‌లైన్ చూడు “రోమా పత్రిక యొక్క అవుట్‌లైన్” ఈ పుస్తకంలో తరువాత కన్పిస్తుంది.) ఈ వరుసలోని తరువాత కొన్ని పాఠాలు “వివరణ” భాగం మీద కేంద్రీకరించబడ్డాయి. సీనాయి పర్వతం వద్ద దేవుడు యూదులతో చేసిన నిబంధనకు విశ్వాసమువలన నీతిమంతులుగా తీర్చబడే సిద్ధాంతంతో ఎలా సంబంధం కలిగి ఉంటుందో అనే దానిని “యూదుల సమస్య” అని Jim McGuiggan పిలిచిన[1] విషయం మీద పౌలు వివరణను మనం చూస్తాం.

అధ్యాయం 9నుండి 11వరకు గల కొన్ని భాగాలు అర్థం చేసికొనడం కష్టం. “ముండ్ల పంది ముండ్లతో నిండుకొనియున్నట్టు రోమా 9–11 సమస్యలతో నిండికొని ఉన్నాయి” అని Tom Wright అన్నాడు.[2] D. Martyn Lloyd-Jones యిలా రాశాడు, “రోమా పత్రిక ఆరంభమందు ఎనిమిది అధ్యాయాలు ‘సువార్త’ గాను, చివరి నాలుగు అధ్యాయాలు ‘వర్తింపు’ గాను ఎంచి, మధ్యలోని మూడు చిక్కు ముడిగా విడిచి, యిది పాడుపని అని అనేకులు చేతులెత్తారు.”[3]

ఈ అధ్యాయాలు ఎందుకు అంత కష్టంగా ఉన్నాయి? పలు కారణాలు యివ్వవచ్చు. మొదటిది, మనం యికనెన్నడు ఎదుర్కోని మొదటి శతాబ్దపు సమస్యతో అది డీల్ చేస్తుంది. రెండవది, నీవు, నేను చేయదగు విధానంలో పౌలు ఆ సమస్యను సంధించలేదు. తన సమయంలో ఎక్కువ భాగం, తన సాటి యూదుల మనో భావాలను అనుసరించి తన పంథాను అల్లాడు.

ఇది తికమక గల భాగంగా ఉండటానికి మరొక కారణం దోషాన్ని బోధించడానికి యిది ఉపయోగింపబడింది. అనేక సంవత్సరాలుగా, భవిష్యత్ జ్ఞానము, భవిష్యత్ నిర్ణయము, మరియు ఏర్పాటు అనేవాటికి కాల్వినిష్టులకు యిది ప్రియమైన మూల వాక్యంగా ఉండిపోయింది. అప్పుడు, ఇటీవల కాలంలో, వారి “లోకాంతము” యొక్క దృశ్యంలో ఈ అధ్యాయాలను వెయ్యేండ్ల పరిపాలనావాదులు ఒక భాగంగా తమ సిద్ధాంతంలో చేర్చుకున్నారు. వారికి ప్రత్యేకమైన ఆసక్తిని కలిగించే మాటలు రోమా

11:26లో ఉన్నాయి: "ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు." లోకాంతము యొక్క చివరి కాలంలో ఎప్పుడో, యూదులందరు యేసును మెస్సీయగా అంగీకరిస్తారని వారు ఉపదేశిస్తారు.

చివరిగా, యిది పోటీకి పిలిచిన భాగం ఎందుకంటే, ఈ అధ్యాయాలు మొదటి శతాబ్దపు సమస్యతో సంబంధం కలిగినవైయున్నందున, అవి మనకు ఎలా వర్తిస్తాయో చూడడం అంత సులభం కాదు. (రోమా 8తో రోమా 12ను పౌలు అనుసరించి ఉండి నట్టయితే, 9నుండి 11 అధ్యాయాలను మనం ఎన్నడూ పోగొట్టుకొనక ఉండేవారమేనని చెప్పబడింది.) ఏది కాకపోయినా, రోమా 9–11ను ప్రభువు భద్రపరచినందున, పౌలు సందేశం క్రైస్తవ యుగమంతటికి చెందినదైయుండాలి. ఈ అధ్యాయాలను మనం చదువుతుండగా, ఏమి నేర్చుకోవాలని దేవుడు మనలను కోరుతున్నాడో దాన్ని కనుగొనడం మన లక్ష్యంగా ఉంది.

ఈ పాఠము మొదట మూల వాక్యాన్ని చర్చించి తరువాత ఈ వచనాల్లో పొందుపరచబడిన శాశ్వత సత్యాలపై దృష్టి నిలుపుదాం. ఈ పాఠం అధ్యాయం 9లోని 13 వచనాలను చుట్టి వస్తూ, రోమా పత్రికలోని ఈ క్రొత్త భాగానికి పరిచయంగా ఉంటుంది.

## గంభీరమైన మూల వాక్యం (9:1-13)

### పౌలు యొక్క దుఃఖం (1–5 వచనాలు)

ఆత్మ యొక్క నడిపింపు క్రింద, తన సాటి యూదులకు పౌలు అధ్యాయం 9ని విన్నవించుకొనడంలో బహు నేర్పును కనుపరచాడు. వారి పట్ల తనకున్న ప్రేమను, అక్కరను వ్యక్తపరచుతూ ఆరంభించాడు. 8 అధ్యాయాలవరకు జనులు ధర్మశాస్త్రాన్ని ఆచరించడంవలన గాని, సున్నతివలన గాని నీతిమంతులుగా తీర్చబడరని పౌలు అంటూ వచ్చాడు. అది నిజం కాకపోయినా తన స్వజనులకు ద్రోహం చేసినవాడై యున్నట్టు కనబడతాడేమోయని అతడు గుర్తించాడు. పౌలుకు దేవుడనుగ్రహించిన పరిచర్య అన్యజనుల కొరకైనదేనా (రోమా 11:13; అపొస్తలుల కార్యములు 9:15; గలతీయులకు 2:9లను చూడు), అతడు అన్యజనుల వైపుకు మరలక ముందు అతడు యూదులకు సువార్త ప్రకటించాడు (అపొస్తలుల కార్యములు 13:14, 46 చూడు). రోమా పత్రికలోని చర్చకు వచ్చిన ప్రతిపాదనలో, సువార్త "మొదట యూదునికి" అని అతడు చెప్పాడు (1:16). ఇక్కడ అతడిలా అంటున్నాడు,

> నాకు బహు దుఃఖమును, నా హృదయములో మానని వేదనయు కలవు. క్రీస్తునందు నిజమే చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు. పరిశుద్ధాత్మయందు నా మనస్సాక్షి నాతో కూడ సాక్ష్యమిచ్చుచున్నది. సాధ్యమైనయెడల, దేహసంబంధులైన నా సహోదరుల కొరకు నేను క్రీస్తునుండి వేరై శాపగ్రస్తుడనై యుండగోరుదును (9:1–3).

పౌలు చెప్పబోతున్నది సత్యమని స్థాపించడానికి ఈ ప్రతిపాదన యిలా ఆరంభ మౌతుంది: "క్రీస్తునందు నిజమే చెప్పుచున్నాను, అబద్ధమాడుట లేదు. పరిశుద్ధాత్మయందు నా మనస్సాక్షి నాతో[4] కూడ సాక్ష్యమిచ్చుచున్నది" (2 వచనం). "క్రీస్తునందు," "పరిశుద్ధాత్మయందు" అనే ఈ రెండు ప్రయోగాలు దేవత్వంలోని ఈ యిద్దరి సమక్షంలో పౌలు ఈ మాటలు పలుకుతున్నట్టును, సత్యం మాట్లాడడంలో అతడు తప్పిపోయినట్టయితే, వారికి జవాబు చెప్ప బాధ్యుడైయున్నట్టును పౌలు గుర్తించాడు.[5]

పౌలు చెప్పదలచిన సత్యమిది: "నాకు బహు దుఃఖమును, నా హృదయములో మానని వేదనయు కలవు" (1 వచనం). ఇంతటి భయంకరమైన దుఃఖంలో అతని ముంచివేసినదేమి? తన సాటి యూదులు యేసును మెస్సీయగా నిరాకరించినందున నశించిపోయారనేది తరువాత జరుగనైయున్న చర్చ సూచిస్తుంది. "ఇశ్రాయేలీయులు రక్షణపొందవలెనని" తన "హృదయాభిలాషయు, వారి విషయమై తాను చేయు ప్రార్థనయై యున్నట్టు" అధ్యాయం 10లో అతడు తెలిపాడు (1 వచనం).

పౌలు యొక్క అక్కర ఎంత గొప్పది? వచనం 3లో దిగ్భ్రమ కలిగించే ప్రతిపాదనను విను: "సాధ్యమైనయెడల, దేహసంబంధులైన నా సహోదరుల కొరకు నేను క్రీస్తునుండి వేరై శాపగ్రస్తుడనై యుండగోరుదును." "శాపగ్రస్తుడనై" అనేది *anathema* నుండి తర్జుమా చేయబడింది. శాపగ్రస్తమైన కర్మకు పౌలు ఆ పదాన్ని వాడతాడు. "... దేవుని న్యాయమైన ఉగ్రతకు అప్పగించడమనేది భావన. ..."[6] *anathema* అనే పదానికి సంబంధించి Douglas J. Moo యిలా అభిప్రాయపడ్డాడు, "క్రొత్త నిబంధనలో, దేవుని ప్రజలనుండి మినహాయించబడి శిక్షావిధి క్రింద ఉన్నవాడైయుంటాడు (1 కొరింథీయులకు 12:3; 16:22; గలతీయులకు 1:8–9 చూడు)."[7]

తన తోటి యూదుల కొరకు పౌలు శాపగ్రస్తుడై ఉండ వల్లపడదనుకో. "మనలో ప్రతివాడును తన్నుగురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను" అని అధ్యాయం 14 అంటుంది (12 వచనం). అది సాధ్యమైతే, అది దేవుని చిత్తమైతే, యూదులైన తన సహోదరులను రక్షించడానికి అతడు అంత దూరమైనా వెళ్లడానికి యిష్టపడుతున్నాడు. బంగారు దూడను చేసికొని దేవునికి కోపము పుట్టించిన ఇశ్రాయేలీయుల పట్ల మోషే కనుపరచిన అక్కరను యిది మనకు గుర్తుచేస్తుంది:[8] "అయ్యో యీ ప్రజలు గొప్ప పాపము చేసిరి; వారు బంగారు దేవతను తమకొరకు చేసికొనిరి. అయ్యో నీవు వారి పాపమును ఒకవేళ పరిహరించితివా, లేనియెడల నీవు వ్రాసిన నీ గ్రంథములోనుండి నా పేరు తుడిచివేయుమని బతిమాలుకొనుచున్నాననెను" (నిర్గమకాండము 32:31, 32).[9] "నీవు నా తోటి ఇశ్రాయేలీయులకు శిక్ష విధించినట్టయితే, నాకును శిక్ష విధించుమన్నట్టు" మోషే ప్రార్థించాడు. పౌలైతే, తనతోటి యూదులకు శిక్ష విధించడానికి బదులు తనకే శిక్ష విధించుమని ప్రార్థించాడు. రెండు సందర్భాలలోను, గాఢమైన అక్కర మనఃపూర్వకమైన ప్రేమ వ్యక్తపరచబడ్డాయి.

రోమా 9:3లోని ఈ మాటలను గమనించు: "దేహ సంబంధులైన నా సహోదరుల కొరకు." సాధారణంగా "సహోదరులని" పౌలు తన సాటి క్రైస్తవులను సూచించడానికి ఆ పదం వాడతాడు (ఉదాహరణకు, 1:13; 12:1; 15:30 చూడు); కాని యిక్కడ

అతడు తన తోటి యూదులకు వర్తింపజేస్తున్నాడు. యూదులతో తనకున్న బంధాన్ని అతడు నొక్కి చెప్పగోరతాడు, వారు తన "సొంత శరీరమును రక్తమునైయున్నారు" (9:2; TEV). ఆత్మ సంబంధంగా, అతడు క్రైస్తవుడు; అయితే జాతీయంగా, అతడొక యూదుడు. (నేను క్రైస్తవుడను; కాని నేను రోపర్ కుటుంబంలో ఒక భాగమని, అమెరికా పౌరుడననే వాస్తవాన్ని అది మార్చలేదు.)

యూదులను పౌలు తన "సహోదరులని," "దేహ సంబంధమైన బంధువులని," యూదా జనాంగముపై దేవుడు ప్రసాదించిన దీవెనల సంగ్రహముతో పలికాడు. "అట్లయితే యూదునికి కలిగిన గొప్పతనమేమి?" అని గతంలో అతడు అడిగాడు (3:1ఎ). "ప్రతి విషయమందును అధికమే" అని తన ప్రశ్నకు తానే బదులిచ్చాడు. అయితే ఆ సమయమందు అతడు పేర్కొన్న ఒకే ఒక ఆధిక్యత, "దేవోక్తులు యూదుల పరము చేయబడెను" అనేదే (2 వచనం). ఇప్పుడు అతడు ఆ జాబితాను పెంచాడు: 9:4, 5లో దేవుడు యూదులకు ప్రసాదించిన తొమ్మిది దీవెనలను అతడు పేర్కొన్నాడు:

> వీరు ఇశ్రాయేలీయులు; దత్తపుత్రత్వమును మహిమయు నిబంధనలును ధర్మశాస్త్ర ప్రధానమును అర్చనాచారాదులును వాగ్దానములును వీరివి. పితరులు వీరివారు; శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు. ఆమేన్.

(1) "ఇశ్రాయేలీయులు." పౌలు మొదటిగా, "వీరు ఇశ్రాయేలీయులు" అని అన్నాడు. యాకోబు దేవదూతతో పెనుగులాడిన తరువాత, అతని పేరు "ఇశ్రాయేలుగా" మార్చ బడింది (ఆదికాండము 32:28), దానికి అర్థం "దేవునితో పోరాడినవాడు" లేక "దేవుడు పోరాడతాడు" అని.[10] "ఇశ్రాయేలీయుడు" అనే పదం ఇశ్రాయేలు/యాకోబు సంతతివాడని సూచింపబడతాడు; "అది యూదులకు ప్రత్యేక ప్రాధాన్యతగా ఉంటుంది. నిబంధనల మధ్య కాలంలోను తరువాత (క్రొత్త నిబంధన) కాలంలోను, పాలస్తీనాలోని యూదులు దేవునిచే ఏర్పరచబడిన జనాంగమని చెప్పుకొనడానికి ఆ పేరును ఉపయోగించుకునే వారు."[11] (రోమా పత్రికలోని తొలి 8 అధ్యాయాలలో పౌలు "యూదుడు," "యూదులు" అనే పదాలే ఉపయోగించాడు; కాని 9నుండి 11 అధ్యాయాలలో మాత్రం అతడు ప్రధానంగా, "ఇశ్రాయేలు" మరియు "ఇశ్రాయేలీయులు" అనే వాడాడు.)

(2) "దత్తపుత్రత్వము." "దత్త పుత్రత్వము వారికే చెందుతుందని" పౌలు ఆ తరువాత అన్నాడు. "దత్తపుత్రత్వము" అనేది ఇశ్రాయేలు జనాంగమునే దేవుడు తన కుమారులు గాను, కుమార్తెలు గాను ఏర్పరచుకొన్నాడన్న విషయాన్ని నొక్కి చెప్తుతోంది (నిర్గమ కాండము 4:22; హోషేయ 11:1 చూడు).[12] ఆయన ఇశ్రాయేలునే గాని, ఐగుప్తు లేక బబులోను లేక అష్షూరువంటి బలీయమైన దేశాలను తన జనాంగంగా ఏర్పరచుకొనలేదు. "భూమిమీద సకల వంశములలోను మిమ్మును మాత్రమే నేను ఎరిగియున్నాను" అని దేవుడు ఇశ్రాయేలీయులకు తెలిపాడు (ఆమోసు 3:2ఎ).

(3) మహిమ. తరువాత "మహిమ" పేర్కొనబడింది. దేవుడు ఇశ్రాయేలీయులను తన ప్రజలుగా ఏర్పరచుకొనుటలోనే వారికి మహిమ ప్రసాదించబడిందని దీని అర్థం

కావచ్చు. తన ప్రజల మధ్య దేవుని ప్రసన్నత మహిమ గలదైయున్నట్టు దీని భావం కావచ్చు. దీనికి హెబ్రీ పదం *shakinah.* ఇశ్రాయేలీయులను అరణ్యములో నడిపించిన కాలంలో పగలు మేఘ స్తంభములోను రాత్రి అగ్ని స్తంభములోను దేవుని మహిమ ప్రదర్శింపబడింది (నిర్గమకాండము 13:21 చూడు). ప్రత్యక్ష గుడారము నిర్మింపబడి నప్పుడు, దేవుని మహిమ దాన్ని నింపింది (నిర్గమకాండము 40:34), దేవాలయము ప్రతిష్ఠింపబడినప్పుడు సయితం అదే జరిగింది (1 రాజులు 8:10, 11). ఇశ్రాయేలు మాత్రమే ఈ విధంగా ఘనపరచబడింది.

(4) "నిబంధనలు." నాల్గవ సంగతి "నిబంధనలు."[13] వారి పితరుడైన అబ్రాహాముతో – దేవుడు ఒక నిబంధన చేశాడు (ఆదికాండము 17:1–8; 12:1–3; 22:18లను చూడు). సీనాయి పర్వతము వద్ద యూదా జనాంగముతో ఆయన మరియొక నిబంధన చేశాడు (నిర్గమకాండము 24:8; 20:1–17 చూడు). ఇతర నిబంధనలు కూడ చేయబడ్డాయి. వాటిలో ఆయన రాజైన దావీదుతో చేసిన నిబంధన చేర్చబడింది (2 సమూయేలు 23:5; 7:12 చూడు). ఈ నిబంధనలన్నింటితో ఇశ్రాయేలు జనాంగం మాత్రమే సంబంధం కలిగియుంది.

(5) "ధర్మశాస్త్రము." తరువాత పౌలు, "ధర్మశాస్త్ర ప్రధానములను" గూర్చి మాట్లాడాడు, దేవోక్తులు యూదుల పరము చేయబడెను అనేదే యూదులకున్న ఆధిక్యతగా ముందుగానే గుర్తించాం (3:1, 2). రచనలో దేవుని నియమం కలిగినవారు యూదులు తప్ప మరెవ్వరూ లేరు. ఏదియెలాగున్నా, అధ్యాయం 9లో పౌలు జాబితాలో "ధర్మశాస్త్ర ప్రధానమును" కూడ చేర్చాడు. "ఆ పర్వతము మీద ఉరుములు మెరుపులు సాంద్ర మేఘము బూరధ్వని, కొలిమి ధూమమువలె లేచిన ధూమము, పర్వతమంతయు మిక్కిలి కంపించడం" అనే ఒక సందర్భాన్ని నీ మనస్సులో చిత్రించుకో. "యెహోవా అగ్నితో సీనాయి పర్వతము మీదికి దిగి వచ్చినందున అదంతయు ధూమ మయమైయుండెను. దాని ధూమము కొలిమి ధూమమువలె లేచెను, పర్వతమంతయు మిక్కిలి కంపించెను" (నిర్గమకాండము 19:16, 18). ఇంతకంటె కనులకు వింతైన దృశ్యాన్ని ఊహించడమే కష్టం – అది కూడ ప్రత్యేకించి ఇశ్రాయేలుకు చెందిందే.

(6) ఆరాధన. యూదుల దీవెనలలో "అర్చనాచారాదులును" పౌలు చేర్చాడు ("దేవాలయము" అని ఆంగ్లంలో చేర్చబడిన పదం తెలుగులో లేదు). కాని "అర్చనాచా రాదులు" అనేది *latreia* అనే పదంనుండి తర్జుమా చేయబడింది. ఇది దేవునికి చేసే సేవ, ఆయనను ఆరాధించడం కూడా చేర్చబడింది.[14] దేవుడు తన్ను సమీపించే అవకాశాన్ని సాధ్యం చేశాడనే దానిమీద యిక్కడ నొక్కి చెప్పబడింది. ప్రత్యక్ష గుడా రములోను, అటు తరువాత దేవాలయములోను వారు ఆయనను ఎలా సమీపించాలో ఆ సంబంధమైన ఖచ్చితమైన వివరాలను దేవుడు వారికి ప్రసాదించాడు. దేవుని ఎలా సంధించాలో – ఆయన ఆశీర్వాదముల కొరకు ఎలా విన్నవించుకోవాలో, ఆయన కనికరమును ఎలా పొందాలో ఆ విధానాన్ని ఇశ్రాయేలీయులకు మాత్రమే ప్రత్యేకించి చెప్పబడింది.

(7) "వాగ్దానములు." "వాగ్దానములును వీరివి" అంటూ వచనం 4లో ముగించ

బడుతుంది. దేవుని ప్రజలకొరకైన వాగ్దానాలతో పాత నిబంధన నింపబడింది, కాని మెస్సీయ రాకకు సంబంధించిన వాగ్దానాలు అతి ప్రాముఖ్యమైనవిగా ఎంచబడ్డాయి. ఇశ్రాయేలీయులకు మాత్రమే ఈ వాగ్దానాలు యివ్వబడ్డాయి.

(8) "పితరులు." వచనం 5 ఎనిమిదవ దీవెనతో ఆరంభమౌతుంది: "పితరులు వీరివారు." (NIV అన్నట్టే తెలుగులో ఉంది). అసలైన తండ్రులు/పితరులు: అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు అనేవారు. యూదులైతే ఈ వర్గంలో మోషే, దావీదు వంటివారిని సహా చేర్చారు. యూదులు తమ పితరులను బట్టి న్యాయ సమ్మతంగానే అతిశయించారు.

(9) "క్రీస్తు." చివరిదియు (మిక్కిలి ముఖ్యమైనదియునైన) ఆధిక్యత వచనం 5 చివరి భాగంలో వ్రాయబడింది: "శరీరమునుబట్టి క్రీస్తు [మెస్సీయ] వీరిలో పుట్టెను." ఒక్క జనాంగాన్ని వేరు చేయడంలో దేవుని ప్రాథమిక ఉద్దేశం ఎవరి ద్వారా మెస్సీయ (క్రీస్తు) వస్తారో ఆ జనులను ఆయత్తం చేయడమైయుంది. ఇది ఇశ్రాయేలు యొక్క అత్యుత్తమ శ్రేణికి గురుతైయుంది; ఏ యితర జనాంగం ఈ విధంగా ఘనపరచ బడలేదు.

"శరీరమునుబట్టి" అనే ప్రయోగాన్ని పౌలు ఉపయోగించాడు ఎందుకంటే శరీర సంబంధమైన (మానవ) పక్షంగా యేసు తన యూదా పితరులనుండి వచ్చారు (రోమా 1:2-4; మత్తయి 1:1-25 చూడు). ఆత్మ సంబంధమైన (దేవుని) పక్షంగా యేసు పరలోకమునుండి వచ్చినవారు (లూకా 1:26-35 చూడు).

"ఎవరి గుండా క్రీస్తు వస్తారో" అని అపొస్తలుడు అనలేదు ఎందుకంటే క్రీస్తు (యేసు) అంతకు ముందే వచ్చారు. యేసును మెస్సీయాగా అంగీకరింపని అనేక మంది యూదులు యింకను మెస్సీయా రావాలని ప్రార్థిస్తారు. Gerald R. Cragg యిలా రాశాడు, "అంధత్వం విపత్కరమైనది, కాని మహిమాయుక్తమైన తన సొంత వారసత్వం విషయమై గుడ్డిగా ఉండడం మాటలలో వ్యక్తపరచలేనంత భయంకరమైన సంఘటనయై ఉంటుంది."[15]

ఇశ్రాయేలీయులపై దేవుని దీవెనలను ప్రత్యేకించి యేసు యొక్క దీవెనను పౌలు ముగిస్తుండగా, అతడు ఉద్వేగంచేత జయింపబడినవాడై ప్రభువును స్తుతించడానికి ఆగాడు: "... క్రీస్తు ... సమస్తమునకు పైనున్నవాడు, దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు. ఆమేన్" (రోమా 9:5బి, సి). అతని స్తుతి పలుకులు క్రీస్తు మొదట "సమస్తము పైన" ఉన్నట్టు గుర్తిస్తున్నాయి. యేసు భూమిని విడిచి వెళ్లడానికి కొంత ముందుగా, "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారమియ్యబడి యున్నదని" చెప్పారు (మత్తయి 28:18). ఆయన ఆరోహణమైన పిమ్మట, ఆయన దేవుని కుడి పార్శ్వమున కూర్చుండి (మార్కు 16:19), అక్కడనుండి ఆయన ఏలుబడి చేస్తున్నారు (1 కొరింథీయులకు 15:25 చూడు).

స్తుతి పలుకులలో తరువాత ఈ మాటలున్నాయి "దేవుడు నిరంతరము స్తోత్రార్హుడై యున్నాడు." ఇది ప్రాథమికంగా, "నిరంతరము స్తోత్రార్హుడైన దేవుడు" (NKJV). వ్రాతలోని విరామ సమయాలు ఆది భాషలోనే తక్కువగా వాడబడినందున, "over all"

తరువాత (,) కామా రావాలో, లేక (.) చుక్క రావాలో నిశ్చయంగా చెప్ప వల్లపడదు. ఆ ప్రయోగం (,) కామా తరువాత (NASB, KJV, NIVలలో వలె) వచ్చినట్టయితే, "దేవుడు నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడనేది" ప్రభువైన యేసుకు సూచిస్తుంది. అది (.) చుక్క తరువాత వచ్చిందంటే (NCV; NEB చూడు), వచనం 5 ముగింపు మాటలు దేవునికి వర్తిస్తాయి.

కనీసం రెండు కారణాలను బట్టి, "దేవుడు నిరంతరం స్తోత్రార్హుడైయున్నాడు" అనే మాటలు యేసు దేవత్వాన్ని సూచిస్తున్నాయి. మొదటిది, ఆది క్రైస్తవ రచయితలు ఈ మాటలను క్రీస్తుకు వర్తింపజేశారు. రెండవది, "శరీరమునుబట్టి" అనేదాన్ని సమం చేసే ఏదో యొకటి అవసరమైయుంటుంది. "శరీరమునుబట్టి," యేసు ఒక ఇశ్రాయేలీయుడు, కాని "ఆత్మనుబట్టి," "ఆయన నిరంతరము స్తోత్రార్హుడైన దేవుడు." "Over all"కు తరువాత (.) పెట్టినా, కుమారుడైన దేవుడు యింకను పౌలు మనస్సులో ఉండవచ్చు.


"[NIV] తర్జుమా ఖచ్చితమైనదని ఊహించి [క్రొత్త నిబంధన] అంతటిలో కన్పించే క్రీస్తు యేసు యొక్క దేవత్వపు మిక్కిలి తేటైన ప్రతిపాదనలన్నిటిలో" రోమా 9:5 ఒకటని Walter W. Wessel పిలిచాడు.[16] "సంబంధిత విషయం చిక్కుతో కూడింది, అయితే వ్యాకరణమందలి వాక్య పరిచ్ఛేదము మరియు సందర్భము 'కామా'తో కూడి ఉంది కనుక, ఈ వచనం క్రొత్త నిబంధనలో యేసును 'దేవుడుగా' నిర్ద్వందంగా పరిగణించిందని" Moo వ్రాశాడు.[17]

### దేవుని సర్వాధిపత్యం (6–13 వచనాలు)

అతడు యూదులకు స్నేహితుడే గాని శత్రువు కాడని స్థాపించిన తదుపరి, "యూదుల సమస్యను" చర్చించుటను పౌలు ఆరంభించాడు. వచనం 6ఎ మాటలు రోమా 9–11 సారాంశ ప్రతిపాదనగా పేర్కొన్నారు: "అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు." యూదులనుండి పౌలు ఈలాటి ఆక్షేపణను ఎదుర్కొంటున్నాడు: "మన ప్రజలతో దేవుడు చేసిన నిబంధనలు మరియు మనకు అనుగ్రహింపబడిన పవిత్రమైన వాగ్దానములను గూర్చి నీవు యిప్పుడే మాట్లాడియు, నీతిమంతుడుగా తీర్చబడుటకు ఒకడు యేసునందు విశ్వాసముంచవలెనని నీవు నిర్బంధించుచున్నావు. ఎక్కువమంది యూదులు యేసును మెస్సీయగా నమ్మరు గనుక దేవుడు మాతో చేసిన నిబంధన విషయంలోను, మాతో ఆయన చేసిన వాగ్దానాల విషయంలోను తప్పిపోయాడని నీవు చెప్పుతూ ఉండాలి."

దేవుని మాట తప్పిపోయినట్టు కాదు అని పౌలు వెంటనే స్పందించాడు. "ఇశ్రాయేలీయులందరు ఇశ్రాయేలీయులు కారు" (6బి వచనం). "Descended" అనేది NASBలో ఇటాలిక్స్‌లో ఉంది, అంటే, అది తర్జుమాదారులచే చేర్చబడినట్టు సూచించ బడింది. అసలైన మూల వాక్యము "ఇశ్రాయేలీయులందరు ఇశ్రాయేలీయులు కారు" అని ఉంది (KJV చూడు). రెండు వృత్తాలను ఆలోచించు; ఒక వృత్తము పెద్ద వృత్తములో ఉంది.[18] ఈ రెండును "ఇశ్రాయేలీయులే": పెద్ద వృత్తము ఇశ్రాయేలు (యాకోబు) భౌతికమైన సంతానమైయుండగా, చిన్న వృత్తాన్ని "నిజమైన ఇశ్రాయేలు"

అని మనం పిలువవచ్చు. (తరువాత తన చర్చలో, పౌలు వారిని "శేషము" అని పిలిచాడు [9:27; 11:5].)




చిన్న వృత్తంలో ఉన్నవారు ఇశ్రాయేలు (యాకోబు) యొక్క భౌతిక సంతతివారే, కాని వారు యేసునందు కూడ విశ్వాసముంచినవారే. "బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాడు ... అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు" అని అధ్యాయం 2లో పౌలు అన్నాడు (28, 29ఎ వచనాలు). అధ్యాయం 2లోని "నిజమైన యూదుడు" మరియు అధ్యాయం 9లోని "నిజమైన ఇశ్రాయేలీయుడు" అనేవి – యేసును మెస్సీయగా అంగీకరించి, యూదా జనాంగం కొరకైన దేవుని ఉద్దేశాలను నెరవేర్చే కొద్దిమంది యూదులను సూచించినవే.

రోమా 2:28, 29లోను, 9:6బిలోను ఉన్న ప్రతిపాదనల వంటివి యూదులలో అధిక సంఖ్యాకులకు దిగ్భ్రమ కలిగించియుండవచ్చు. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులు తమకు పితరులైయుండడమే వారి నిత్య రక్షణకు సరిపోతుందని వారు నమ్మారు. ఇది నిజం కాదు అని చెప్పడానికి గతంలో దేవుడు చేసిన రెండు అవకాశాలను పౌలు తన పాఠకులకు గుర్తుచేశాడు.

(1) దేవుడు ఇస్సాకును కోరుకున్నాడు (7–9 వచనాలు). అబ్రాహాముకు భౌతికమైన సంతతియైనంత మాత్రానే చాలదని పౌలు తొలుత స్థాపించాడు: "అబ్రాహాము సంతానమైనంత మాత్రముచేత అందరు పిల్లలు కారు గాని: 'ఇస్సాకువల్లనైనది నీ సంతానము అనబడును' " (9:7). అబ్రాహాముకు హాగరు ద్వారా కలిగిన ఇష్మాయేలుతో పాటు పలువురు పిల్లలున్నారు (ఆదికాండము 25:1, 2; ఆదికాండము 16:15 చూడు). అయినప్పటికిని, ఆదిలో అబ్రాహామునకు యివ్వబడిన వాగ్దానాలను అతని పిల్లలలో ఒకడు మాత్రమే పొందుతాడు. రోమా 9:7లోని కొటేషన్ ఆదికాండము 21:12నుండి తీయబడింది. "ఇస్సాకువలన అయినదియే నీ సంతానమనబడును" అని దేవుడు అక్కడ తెలియజేశాడు.

"అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలు కాదు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు" అంటూ పౌలు కొనసాగించాడు (రోమా 9:8). "శరీర సంబంధులైన పిల్లలు" అనేది విస్తరించిన అబ్రాహాము యొక్క

భౌతిక సంతతికి సంబంధించినది – ఇస్సాకు ద్వారాను, ఇష్మాయేలు సంతతివారు (అరబ్బులు), కెతూరా ద్వారా వచ్చిన సంతానము (మిద్యానీయులును, యితరులు). ఏదియెలాగున్నా, దేవుడు కేవలం "వాగ్దాన సంబంధులైన పిల్లలను" మాత్రమే (ఇస్సాకు ద్వారా) తన పిల్లలుగాను, అబ్రాహాము యొక్క నిజమైన సంతానంగాను అంగీకరిస్తాడు.

"వాగ్దాన సంతానం" అనేవారు వాగ్దానంనుండి వచ్చిన పిల్లలను సూచిస్తుంది. అది ఏ వాగ్దానం? పౌలు యిలా అన్నాడు, "వాగ్దానరూపమైన వాక్యమిదే: 'మీదటికి ఈ సమయమునకు వచ్చెదను; అప్పుడు శారాకు కుమారుడు కలుగును' " (9 వచనం). అబ్రాహాము రమారమి 99 సంవత్సరములవాడును, శారా 90 సంవత్సరముల ప్రాంతమునై యున్నప్పుడు దేవుడు అతనికి యిలా వాగ్దానం చేశాడు: "మీదటికి ఈ కాలమున నీయొద్దకు నిశ్చయముగా మరల వచ్చెదను; అప్పుడు నీ భార్యయైన శారాకు ఒక కుమారుడు కలుగునని చెప్పెను" (ఆదికాండము 18:10). ఒక సంవత్సరం తరువాత, దేవుడు తన వాగ్దానాన్ని నెరవేర్చాడు (21:1–3), మరియు ఇస్సాకు జన్మించాడు.

పౌలు తన ఆలోచనా సరళితో ఎటు పోతున్నాడు? ఇష్మాయేలు, ఇస్సాకుల మధ్య దేవుడు తనకిష్టమైనదానిని ఎన్నుకున్నాడు అని అనగానే, దేవునికి అలా ఎన్నుకునే హక్కు ఉందని, అందులో ఆయన సరియైన పనిని జరిగించాడని యూదులు అంగీకరిస్తారనేది నిస్సందేహం. పౌలు వారిని ఈ తీర్మానానికి తీసికొని పోతున్నాడు: దేవుడు, దేవుడు గనుక ఆయనకు ఆలాటి ఎన్నిక చేసికొనే హక్కు ఉంటుంది, ఆయన కోరుకున్న ప్రతివి సరియైనవే. అందువలన భౌతికమైన ఇశ్రాయేలులో "నిజమైన ఇశ్రాయేలుగా" ఎవరిని కోరుకుంటాడో ఆ హక్కు ఎల్లప్పుడు క్రీస్తువారితో ఉంటుంది. భౌతికమైన ఇశ్రాయేలులో తనకు కావలసినవారిని కోరుకొనడానికి దేవునికి హక్కు ఉంది.

(2) దేవుడు యాకోబును కోరుకున్నాడు (10–13 వచనాలు). పితరులు భౌతికమైన సంతానమైయున్నందుననే చాలదు. పౌలు ఒక తరము ముందుకు సాగి, ఇస్సాకు కుమారుల యొద్దకు వచ్చాడు:

> అంతేకాదు; రిబ్కా మన తండ్రియైన ఇస్సాకు అను ఒకనివలన గర్భవతియైనప్పుడు, ఏర్పాటును[19] అనుసరించిన దేవుని సంకల్పము, క్రియల మూలముగా కాక పిలుచువాని మూలముగానే నిలుకడగా ఉండు నిమిత్తము, పిల్లలింక పుట్టి మేలైనను కీడైనను చేయక ముందే "పెద్దవాడు చిన్నవానికి దాసుడగును" అని ఆమెతో చెప్పబడెను. ఇందును గూర్చి "నేను యాకోబును ప్రేమించితిని, ఏశావును ద్వేషించితిని" అని వ్రాయబడియున్నది (రోమా 9:10–13).

తాను కోరుకున్న ఎవరినైనా ఏర్పాటు చేసికొనడానికి సర్వాధికారపు హక్కు దేవునికి ఉంది అని పౌలు స్థాపించగోరాడు. ఆయనకు "సంపూర్ణమైన" అధికారమున్న కారణాన ఎవడూ ఆయనను ప్రశ్నించ వల్లపడదు. గత ఉదాహరణకు సంబంధించి (ఇష్మాయేలుపై ఇస్సాకును ఏర్పరచుకొనడం) ఇష్మాయేలుకంటే ఇస్సాకు ఎక్కువ

భక్తిపరుడైయుండినందున జరిగినదని వాదింపవచ్చు. ఈ ఉదాహరణలో (ఏశావుకు బదులు యాకోబును ఏర్పాటు చేసికొనడం), ఆ కవలలు యిద్దరు జన్మించక ముందే జరిగింది. అందువలన, సాధనలు, మంచితనము, దాగియున్న శక్తి సహితము భాజకములు కానేరవు.[20] నీకు ఈ కథ జ్ఞాపకం ఉండియుండవచ్చు:[21] రిబ్కాకు కవలలు గర్భమందుండగా, దేవుడు ఆమెకు ఈ సమాచారం యిచ్చాడు, "రెండు జనములు నీ గర్భములో కలవు; రెండు జన పదములు నీ కడుపులోనుండి ప్రత్యేకముగా వచ్చును; ఒక జనపదముకంటే ఒక జన పదము బలిష్ఠమైయుండును; పెద్దవాడు చిన్నవానికి దాసుడగును" (ఆదికాండము 25:23). కొంత కాలం గడిచిన తరువాత కవలలు జన్మించారు: మొదట ఏశావు తరువాత యాకోబు వచ్చారు (ఆదికాండము 25:24–26).

రోమా 9:12లో "పెద్దవాడు చిన్నవానికి దాసుడగును" అనే ప్రతిపాదనకు కొందరు ఆశ్చర్యపోయారు. వాస్తవానికి, ఆదికాండము 33:8బి ప్రకారం, ఏశావును యాకోబు "ప్రభువా," అని పిలువడంలో వ్యత్యాసాన్ని కనుపరచాడు. ఆదికాండము 25లోని పూర్తి ప్రతిపాదన విషయాన్ని తేటపరచుతోంది, ఎందుకంటే, "రెండు జనములు నీ గర్భములో కలవు; రెండు జనపదములు నీ కడుపులోనుండి ప్రత్యేకముగా వచ్చును; ఒక జనపదము కంటే ఒక జనపదము బలిష్ఠమైయుండును; పెద్దవాడు [అంటే, పెద్దవాని సంతతి] చిన్నవానికి [చిన్నవాని సంతతికి] దాసుడగును" అని రిబ్కా వింది (23 వచనం; నొక్కి చెప్పింది నాది). (ఇశ్రాయేలీయుల రాజైన దావీదు క్రింద) ఏశావు సంతతివారు (ఎదోమీయులు) యాకోబు సంతతివారికి దాసులైయుండడమనేది చారిత్రక విషయమై యుంది (2 సమూయేలు 8:14 చూడు).

ఆదికాండము 25:23 వ్యక్తిగతమైన ప్రవచనం కాదు, అది జాతీయ ప్రవచనమై ఉంది. ఈ తీర్మానం రోమా 9:13లో కోట్ చేయడంవలన తిరిగి ప్రవేశపెట్టబడింది: "ఇందును గూర్చి 'నేను యాకోబును ప్రేమించితిని, ఏశావును ద్వేషించితిని' " అని వ్రాయబడియున్నది. ఈ కొటేషన్ మలాకీ 1:2, 3నుండి వచ్చింది:


> యెహోవా సెలవిచ్చునదేమనగా, "నేను మీ యెడల ప్రేమ చూపియున్నాను," అయితే మీరు "ఏ విషయమందు నీవు మాయెడల ప్రేమ చూపితివందురు." "ఏశావు యాకోబునకు అన్న కాడా?" అయితే "నేను యాకోబును ప్రేమించితిని; ఇదే యెహోవా వాక్కు. ఏశావును ద్వేషించి అతని పర్వతములను పాడుచేసి అతని స్వాస్థ్యమును అరణ్యమందున్న నక్కల పాలు చేసితిని."

ఇశ్రాయేలు జనాంగముగా యెహోవా మాట్లాడుతున్నాడు, మరియు ఏశావు అనే రెఫరెన్సు ఎదోము దేశానికి సంబంధించినదైనట్టు సందర్భం తేటపరచుతుంది (4 వచనం గమనించు).

"ఏశావును ద్వేషించితిని" అనే ప్రతిపాదన విషయంలో కూడ కొందరు ఆశ్చర్యాన్ని వ్యక్తపర్చుతారు. లేఖనాల్లో "ద్వేషము" అనే పదం "తక్కువగా ప్రేమించు" అనే భావంతో కొన్నిసార్లు ఉపయోగించబడింది (లూకా 14:26తో పోల్చి చూడు). "ద్వేషించెను" అనే

పదం తరువాత రోమా 9:13లో ABనందు ఈ వివరణ ఉంది: "యాకోబు పట్ల నాకున్న భావం కంటె తక్కువ గౌరవం కలిగియున్నాను." రోమా 9లో పౌలు ఉద్దేశానికి సంబంధించి, "యాకోబును ఏర్పరచుకొంటిని ఏశావును నిరాకరించితిని" అన్నట్టు వచనం 13 యొక్క కొటేషన్ను చెప్పవచ్చు.

రోమా 9:1–13లో ఏర్పరచుకున్న రెండు సంఘటనలు సేవకు సంబంధించినవే గాని రక్షణకు సంబంధించినవి కావు. Leon Morris యిలా రాశాడు, "తన పత్రికలోని ఈ భాగమంతటిలో ప్రాథమికంగా ఇశ్రాయేలు మొత్తం తన మనస్సులో ఉన్నట్టుగా కన్పిస్తుంది, వ్యక్తులు కారు. మరియు నిత్య రక్షణ కొరకు కాకుండ సేవ కొరకు ఏర్పరచు కొనడాన్ని గూర్చి పౌలు డీల్ చేస్తున్నట్టు కన్పిస్తుంది."[22] "నిత్య రక్షణ కాక ఏర్పాటులో ఉన్నవారికి గల ఆధిక్యత మనస్సులో ఉన్నట్టు" Morris మరల అన్నాడు.[23] దేవుడు తన దైవికమైన ఉద్దేశాన్ని కొనసాగించుటకు ఎవరిని ఉపయోగించుకోవాలి అనేదాన్ని గూర్చి ఏర్పరచుకున్నాడు, అయితే అలా చేయటంలో ఏర్పరచబడినవారి నిత్య గమ్యంపై ఏ ప్రభావమును చూపదు. J. D. Thomas గారిచే ఉపదేశింపబడిన రోమా 9:11–24పైన క్లాసు కొరకు నేను పేపర్ వ్రాసినప్పుడు,[24] నా పేపరు అడుగు భాగాన ఆయన "తాత్కాలికమైన ఏర్పాటు శాశ్వతమయ్యింది కాదు" అని వ్రాశాడు. కాల్వినిష్టులు దీనిని తమ రుజువుకు మూల వాక్యముగా దీర్ఘ కాలం ఉపయోగించుకున్నారు – కాని వారు ఏమి ఉపదేశింపనుద్దేశించారో దానిని యిది ఉపదేశింపదు.




ఎవరి ద్వారా మెస్సీయ రావాలో ఆ రక్తపు బాంధవ్యాన్ని (గీతను) ఆయన స్థాపించు తుండగా దేవుడు రెండు ఏర్పాట్లు చేసికొన్నట్టు మన మూల వాక్యం తెలిపింది. దేవుడు ఇష్మాయేలుకు పైన ఇస్సాకును ఏర్పరచుకున్నాడు. తరువాత ఏశావు యాకోబుల విషయంలో పెద్ద కుమారునికి పైన చిన్న కుమారుని ఆయన ఏర్పరచుకున్నాడు. ఆయన దేవుడు గనుక దేవునికి యిలా ఏర్పరచుకునే హక్కు ఉందని పౌలు సూచించాడు. ఆయన సర్వాన్ని ఏలేవాడు ఆయనకు అత్యున్నతమైన అధికారముంది. ఏ యూదుడు దీనితో వివాదించడు. అయితే యూదులను కలవరపెట్టేదేమంటే, పౌలు దాన్ని వారికి

వర్తింపజేసిన విధానమే! ఇస్సాకును కోరుకొని ఇష్మాయేలును నిరాకరించడానికిని, యాకోబును ఏర్పరచుకొని ఏశావును నిరాకరించడానికిని దేవునికి హక్కు ఉండినట్టయితే, కొందరు ఇశ్రాయేలీయులను ఏర్పరచుకొని యితరులను నిరాకరించడానికి దేవునికి హక్కు ఉంది. దేవుని సర్వాధిపత్యమనే సిద్ధాంతం రెండంచులు గల ఖడ్గమైయుండి, అది రెండు దిశలను కోస్తుంది.

## ప్రముఖమైన సత్యాలు (9:1-13)

9:14-29 మీద రాబోయే మన తరువాత పాఠంలో పౌలు ఆలోచనా విధానాన్ని తిరిగి ఆలోచించుదాం. మనం ముగించడానికి ముందు, మొదటి శతాబ్దపు సమస్యలపై అతని ఉపదేశాన్ని తనిఖీ చేసి, ఏ 21వ శతాబ్దపు సత్యాలను కనుగొనగలమో చూద్దాం.[25]

**నశించినవారి పట్ల అక్కర కలిగియుండు (1-3 వచనాలు).**

యూదులను ద్వేషించడానికి పౌలుకు ప్రతి హేతువుంది. దాదాపుగా తాను సందర్శించిన ప్రతి పట్టణంలో అతడు యిబ్బంది పెట్టబడ్డాడు. అయినా, వారు యేసును అంగీకరించకపోతే, దాన్ని ఆలోచించుతుంటే అతని హృదయం పగిలిపోతుంది. వారు యేసును అంగీకరించకపోయినట్టయితే, అధ్యాయం 8లోని అద్భుతమైన దీవెనలను వారు ఎన్నడూ అనుభవించలేరు. మనం ఊహించగలిగినంత మిక్కిలి భయంకరమైన అనుభవాల గుండా పౌలు వెళ్లినా, నశించిన జనులను గూర్చి ఉన్నంతగా గాఢంగా తన బాధలను గూర్చి ఎన్నడూ వ్యక్తపరచలేదు. ప్రభువైన యేసునందు విశ్వసించి ఆయన లోబడకుంటే నిత్యము నశించే ప్రజలచేత నీవు, నేను ఆవరించబడియున్నాం. వారిలో కొందరు "శరీరమునుబట్టి మన బంధువులే కావచ్చు." మనం కూడా "బహు దుఃఖమును మానని వేదనయు" వారిపట్ల మన హృదయాల్లో ఉంచుకోవాలి.

**ఏదైనా మంచిది చెప్పు (4, 5 వచనాలు).**

పౌలు ఉత్తరాల ఆరంభాన్ని తనిఖీ చేయి. వారి సమస్యలను అతడు చర్చించక ముందు సాధారణంగా తన పాఠకులను గూర్చి ఏదో ఒక మంచి చెప్పుతూ ఉంటాడు. యౌవన సువార్తికులేమి (వృద్ధులేమి) పౌలు ఉదాహరణలోనుండి మనం నేర్చుకోగలం. మనము ఇతరులతో అనుకూలమైన బాంధవ్యాల కొరకు చూడవలసిన అవసరముంది.

**అవకాశాలు వ్యర్థపరచుకునే వీలుంది (4, 5 వచనాలు).**

యూదులకు దేవునిచే అనేక ప్రత్యేక ఆధిక్యతలు యివ్వబడ్డాయి, కాని వారు వాటిని సద్వినియోగం చేసికోలేదు. వారు తమ అవకాశాలను వ్యర్థం చేసికొన్నారు, వ్యర్థం చేసికొన్న అవకాశం శాశ్వతంగా వ్యర్థమైపోయినట్టే. ఎఫెసీయులకు 5:16లో, "దినములు చెడ్డవి గనుక సమయము సద్వినియోగము చేసికొనుచు [ప్రతి అవకాశాన్ని కొంటూ] ఉండమని" పౌలు క్రైస్తవులను కోరాడు (AB). దేవుడు మనకు ప్రసాదించే

అవకాశాలను,[26] అందులో ప్రత్యేకించి ఆత్మ సంబంధమైన అవకాశాలను గూర్చి ఆలోచించు: వాటిని మనం వ్యర్థం చేసికొంటే ఎంత విషాదమయమౌతుందో!

**రక్షణ వ్యక్తిగతమైనది (6బి, 7ఎ వచనాలు).**

భౌతికంగా వారు అబ్రాహాము సంతానమైనందువలన మాత్రమే తాము రక్షింపబడతామని యూదులు తలంచారు, కాని అది వాస్తవం కాదు. " 'అబ్రాహాము మాకు తండ్రి అని' మీలో మీరనుకొన మొదలుపెట్టుకొనవద్దు; దేవుడు ఈ రాళ్లవలన అబ్రాహామునకు పిల్లలను పుట్టింపగలడని మీతో చెప్పుచున్నాను" అని బాప్తిస్మమిచ్చు యోహాను ఒకసారి యూదులతో అన్నాడు (లూకా 3:8). నేడు, ఉన్నతమైన క్రైస్తవ తలిదండ్రులు తమ్మును క్రైస్తవులను కావిస్తారని కొందరు తలంచుతున్నట్టున్నారు. అది నిజం కాదు. నీవు తలిదండ్రులనుండి గాని ముత్తవ్వలనుండి గాని రక్షణను వారసత్వంగా పొందలేవు. ఇది వ్యక్తిగతమైన విషయం. వ్యక్తిగతంగా నీవు ప్రభువును అంగీకరించి ఆయన చిత్తాన్ని చేయాలి (యోహాను 8:24; లూకా 13:3; మార్కు 16:16).

**దేవుడు దేవుడైయున్నాడు (11, 12 వచనాలు).**

రోమా 9లో కన్పించే మిక్కిలి ప్రధానమైన సత్యమేమంటే దేవుడు దేవుడైయున్నాడు కేవలం ఆయన దేవుడైయున్నందుననే ఆయన తనకు యిష్టమైనదాన్ని జరిగిస్తాడు[27] – దేవునికున్న ఈ గుణ లక్షణానికి దైవతత్వ శాస్త్ర పదం "అత్యధిక అధికారము." మానవాళి యొక్క స్వేచ్ఛా చిత్తాన్ని గూర్చి ఎక్కువ కాలం గడుపుతూ, దేవుని సర్వాధికారాన్ని గూర్చి కొంచెం సమయం గడుపుతాం. వారు జన్మించక ముందే ఏశావును కాక యాకోబును ఏర్పరచుకొనడం, దేవుడు భవిష్యత్తులోనికి చూచి, తన ఉద్దేశాలకు ఏశావుకంటే యాకోబు శ్రేష్ఠమైన అభ్యర్థియై ఉంటాడని ఎరుగగలడు. అది నిజమే కావచ్చు, కాని పౌలు యొక్క పాయింటు ఏమంటే, ఏశావు యాకోబుల జన్మ తరువాత వారు చేసిన పనులు దేవుడు వారిని ఏర్పరచుకొనడంలో అవసరమైనవి కాదు. దేవుడు దేవుడైయుండి అందునుబట్టి ఏ ఒక్కనికిని ఆయన పూటపడినవాడైయుండడు! ఆయనను, దేవుని ఘనపరచడానికి నేర్చుకుందాం.

**మనం ఎన్నడూ ఎరుగలేనిది ఎంతో ఉంటుంది.**

ఏది కాకపోయినా, అధ్యాయాలు 9నుండి 11వరకు గల కష్టమైన భాగాలు, దేవుని గూర్చియు, ఆయన ఉద్దేశాలను గూర్చియు మనం ఎన్నడూ ఎరుగలేనిది ఎంతో ఉందని మనలను ఒప్పించాలి. దేవుని గూర్చి మనం సమస్తం తెలిసికోవాలని మనలో కొందరు యిష్టపడతారు. ఇదంతయు వ్రాతలో పెట్టి, ఒక పెట్టిలో ఉంచి, దానిపైన ఒక రిబ్బనును అతికించాలని యిష్టపడతాము – కాని దేవుడు ఆ పెట్టిలో యిమడ్చబడడు. "రహస్యములు మన దేవుడైన యెహోవాకు చెందును. అయితే మనము ఈ ధర్మశాస్త్ర వాక్యములన్నిటి ననుసరించి నడుచుకొనునట్లు బయలుపరచబడినవి యెల్లప్పుడు

మనవియు మన సంతతివారివియునగునని" మోషే రాశాడు (ద్వితీయోపదేశకాండము 29:29). దేవుడు కొన్ని సంగతులను మనకు బయలుపరచినందుకే దేవునికి మనం కృతజ్ఞత కలిగియుందాం. ఆయన మనకు ఏమి బయలుపరచాడో దాన్ని పఠించి లోబడియుందాం. ఆయన బయలుపరచాడు – ఆయన సమస్తాన్ని బయలుపరచలేదని కూడ మనం గ్రహించాలి. రోమా పత్రిక మనలను వినయం గల వారినిగా చేయాలి.

**దేవుడు తన వాగ్దానాలను నెరవేర్చుతాడు (6ఎ వచనం).**

రోమా 9–11లో పౌలు మొదటి శతాబ్దపు సమస్యను చర్చిస్తున్నాడని నేను పలు మారులు అన్నాను. ఆ సమస్యను వ్యక్తపరచే విధానం యిక్కడ ఉంది: "యూదా జనాం–గానికి ఆయన చేసిన వాగ్దానాలను దేవుడు నెరవేర్చుతాడా?" ఈ ప్రశ్నను మొదటి శతాబ్దంతో ముడివేద్దాం. అయితే 21వ శతాబ్దానికి అందులో తీవ్రమైన సంగతులు గుప్తమైయున్నాయి: దేవుడు మనకు చేసిన వాగ్దానాలను ఆయన నెరవేర్చుతాడా? రాబోయే పాఠాలలో, ఈ ప్రశ్నతో పౌలు పెనుగులాటను మనం చూస్తాం. అయితే అతని తీర్మానం మన మూల వాక్యం వచనం 6లో ముందుగానే చెప్పబడింది: "అయితే దేవుని మాట తప్పిపోయినట్టు కాదు." శ్రద్ధగా ఆలకించు: దేవుడు మనకిచ్చిన వాక్యం తప్పిపోదు! దేవుడు తన వాగ్దానాలను నెరవేర్చుతాడు. ఈ సత్యంమీద నీవు నీ జీవితాన్ని ఆధారం చేసికోవచ్చు.

## ముగింపు

తరువాత పాఠం 9:14తో ఆరంభమౌతుంది. ఇప్పుడే చెప్పబడిన సత్యాలకు సంబంధించి కొన్ని హెచ్చరికలతో ముగించుదాం. మొదటిది, నీవు క్రైస్తవుడవు కాకపోతే, రక్షణ వ్యక్తిగతమయ్యిందని గ్రహించు. వేరెవ్వరు నీ కొరకు నమ్మి, మారుమనస్సు పొంది, బాప్తిస్మం పొందలేరు. నీవు నీ జీవితాన్ని క్రీస్తుకు సమర్పించియుండక పోయినట్టయితే, నేడే ఆ పని జరిగించు. రెండవది, ప్రభువు ప్రసాదించిన అవకాశాలను సద్వినియోగం చేసికోనట్టయితే, మారుమనస్సు పొంది శ్రేష్ఠంగా జీవించాలని తీర్మానించుకో (అపొస్తలుల కార్యములు 8:22; 1 యోహాను 1:9). నీవు గతంతో డీల్ చేయవలసియుంటే (యాకోబు 5:16 చూడు), దానిని చేయడానికి సమయం యిదే (2 కొరింథీయులకు 6:2).

---

సూచనలు

[1]Jim McGuiggan, *The Book of Romans,* Looking Into The Bible Series (Lubbock, Tex.: Montex Publishing Co., 1982), 5. [2]Quoted in John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 261. [3]Ibid. [4]రోమా 2:15లోని ప్రతిపాదనతో దీన్ని పోల్చు. రోమా పుస్తకం 1లో "అన్యజనులు, మనస్సాక్షి, సువార్త పని (2:14, 15)" మీద కామెంట్సు చూడు. [5]"పరిశుద్ధాత్మయందు" అనేది పౌలు పరిశుద్ధాత్మచే ప్రేరేపింపబడ్డాడనే వాస్తవాన్ని స్థాపించవచ్చు. [6]J. Behm, *"anathema"* in Geoffrey W.

Bromiley, *Theological Dictionary of the New Testament,* ed. Gerhard Kittel and Gerhard Friedrich, trans. Geoffrey W. Bromiley, abr. (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1985), 57. [7]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 292. రోమా 9:3లో *anathema* అంటే శాశ్వతంగా నశించి పోవడమైయుంది. [8]నిర్గమకాండము 32లోని సంఘటన శ్రోతలకు పరిచయం కానిదైతే దాన్నిగూర్చి మరోసారి వివరించు. [9]"యెవడు నా యెదుట పాపము చేసెనో" వాడే బాధ్యుడని దేవుడు మోషేకు తెలిపాడు (నిర్గమకాండము 32:33). [10]ఈ నోటు NASB నా కాపీలో కన్పిస్తుంది.

[11]Walter W. Wessel, notes on Romans, *The NIV Study Bible,* ed. Kenneth Barker (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1985), 1719. [12]"కుమారత్వపు దీవెన (8:14–17)" మీద కామెంట్సు రోమా పుస్తకం 3లో చూడు. [13]కొన్ని ప్రాచీన ప్రతులలో "నిబంధన" అని (ఏకవచనంలో) ఉంది. పౌలు మనస్సులో ఒకే ఒక నిబంధన ఉన్నట్టయితే, అది సీనాయి పర్వతం మీద దేవుడు చేసినదై ఉంటుంది (నిర్గమకాండము 24:8 చూడు). [14]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 563. 12వ అధ్యాయంలో *latreia* గూర్చి ఎక్కువ నేర్చుకుంటాం. [15]Gerald R. Cragg, "The Epistle to the Romans," in *The Interpreter's Bible* (Nashville: Abingdon Press, 1954), 9: 540. [16]Wessel, 1719. [17]Moo, 294. [18]Richard Rogers, *Paid in Full: A Commentary on Romans* (Lubbock, Tex.: Sunset Institute Press, 2002), 147. [19]"ఏర్పరచుకొను" అనేది *eklektos*నుండి తర్జుమా చేయబడింది దీనినుండి మనకు "ఎన్నిక" అనే పదం వచ్చింది (KJV చూడు). కాల్విన్ దైవతత్వ శాస్త్రవేత్తలు "election" అనే పదాన్ని స్వీకరించి దాన్ని వారి థియోలజీలో కీలకమైన దానిగా వాడుకున్నారు. "Election" అనే పదానికి ముందు "s" చేర్చి ఆలోచించు "selection." "మూడు ప్రశ్నలకు ఒకే జవాబు (8:31–37)" రోమా పుస్తకం 3లో "elect" అనే దానిమీద కామెంట్స్ చూడు. [20]ఏశావు కంటే యాకోబును ఎన్నుకోవడం విషయం గూర్చి KJVలో చిన్న బ్రాకెట్‌లో ఉంచబడింది.

[21]పౌలు ప్రస్తావించిన పాత నిబంధనలోని సంగతులన్నిటిని శ్రోతలకు పరిచయం కానివాటిని క్లుప్తంగా వివరించాలి. [22]Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 352. [23]Ibid., 356. [24]David Roper, "Romans 9:11-24," a paper submitted on November 29 for J. D. Thomas, *Romans,* Abilene Christian College (1955). [25]ఈ భాగం కావాలనే సంక్షిప్తంగా వ్రాయబడింది. మీ శ్రోతలకు పరిచయమైన అన్వయముతో వివరించు. [26]అవకాశాలు ప్రాంతాన్ని బట్టి, వ్యక్తులను బట్టి మారుతూ ఉంటాయి. ఇది వ్యక్తిగతంగా చేసికో. [27]అనేక సాధారణ ప్రతిపాదనలవలె, దీనికి కొంత యోగ్యత అవసరం: ఆయన చిత్తానికిని, శీలానికిని అనుగుణంగా ఉన్నంతవరకు దేవుడు తనకు యిష్టమైనదాన్ని చేస్తాడు. ఆ అర్హతలను గుర్తించటానికి నీ సొంతదైన ఉదాహరణను ఈ ఆలోచనలను పంచుకొనడంలో ఉపయోగించు.

---

## రోమా పత్రిక అవుట్‌లైన్

పరిచయం (1:1–17)

- I. సిద్ధాంతపరమైనవి (1:18–8:39)
  - A. నేరారోపణ (1:18–3:20)
    - 1. అన్యజనులు
    - 2. యూదులు
  - B. నీతిమంతులుగా తీర్చబడడం (3:21–5:21)
  - C. పరిశుద్ధపరచబడడం (6:1–7:25)

D. మహిమపరచబడడం (8:1–39)

II. అభ్యాస సంబంధమైనవి (9:1–15:13)

A. వివరణ (9:1–11:36)

1. ఇశ్రాయేలుతో చేయబడిన వాగ్దానాలతో విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడమనేది సమాధానపరచబడింది
2. విశ్వాసంవలన నీతిమంతులుగా తీర్చబడడం దేవుని విశ్వాస్యతతో సమాధానపరచబడింది

B. వర్తింపు (12:1–15:13).

ముగింపు (15:14–16:27)